# వందనం వందనం గిరి నందిని ప్రియ నందన

**పల్లవి:**

వందనం వందనం గిరి నందిని ప్రియ నందన|
వందనం వందనం ముని బృంద హృదయస్యందన||

**అనుపల్లవి:**

వందనం కరి వదన కరుణ|
సదన నీ పద కమలములకిదె వందనం||

||వందనం||

**చరణం 1:**

అయ్యకడ ఐశ్వర్యమడిగి, అమ్మకడ సౌభాగ్యమడిగి|
నెయ్యమున నీ చరణ దాసులకియ్యవ దేవాది దేవా||

||వందనం||

**చరణం 2:**

వెన్నవలె వెన్నెలలవలె క్రొన్ననలవలె మెత్తనిది నీ మది|
దాతవని శుభ దాతవని మా బ్రతుకులేలే నేతవని విని వందనం||

||వందనం||

గిరి నందిని ప్రియ నందన_____ 2